పెట్టెలు సర్దుకొని తల్లిదండ్రులతో కలిసి ఇంటికి వెళ్తున్న ముత్యాలమ్మ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

అప్పుడే ఇంటిబాట

- ఇంకా ప్రారంభం కాని వేసవి సెలవులు.. విద్యార్థులను ఇంటికి పంపిస్తున్న కొన్ని ఆశ్రమ పాఠశాలల హెచ్ఎంలు, వార్డెన్లు
- స్వయంగా తల్లిదండ్రులకు ఫోన్
- పర్యవేక్షణ లోపంతో ఇబ్బందులు

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 16 : జిల్లా గిరిజన సంక్షేమ హాస్టల్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వం ఈ నెల 23 వరకు అన్ని గిరిజన సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు విద్యాబోధన అందించాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే, ప్రభుత్వ ఆదేశాలను గిరిజన సంక్షేమ హాస్టళ్లు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇంకా వారం రోజులపాటు ఆశ్రమ పాఠశాలలను నడపాల్సి ఉండగా, అప్పుడే విద్యార్థులను తమ ఇండ్లకు పంపిస్తున్నారు. ఏకంగా ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల హెచ్ఎంలు, వార్డెన్లు విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి మీ పిల్లలను ఇంటికి తీసుకెళ్లండి అని చెబుతున్నారు. విద్యార్థులకు తరగతుల వారీగా ఫలితాలు ప్రకటన, తల్లిదండ్రులతో మీటింగ్ నిర్వహించకుండానే పిల్లలను ఇంటికి పంపిస్తున్నారు. మహబూబాబాద్ పట్టణంలోని ముత్యాలమ్మ బాలికల ఆశ్రమ పాఠశాలతోపాటు మిగతా అన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులు పుస్తకాలు, దుస్తులు పెట్టెల్లో సర్దుకొని వారి తల్లిదండ్రులతో ఇంటి బాట పట్టారు. దీంతో ఆశ్రమ పాఠశాలలు ఖాళీ అయ్యాయి. విద్యార్థులకు మోటివేషన్ క్లాస్‌లు, ఫలితాలు, పేరెంట్స్ మీటింగ్‌లు పెట్టకుండానే ఇండ్లకు పంపిస్తున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై జిల్లా సంక్షేమ శాఖ అధికారి దేశీరాం నాయక్‌ను వివరణ కోరగా.. పిల్లలు ఇంటికి పంపిచే విషయం తన దృష్టికి రాలేదన్నారు. ఈ నెల 23న వరకు అన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలలు పని చేయాలని, హెచ్ఎం గానీ, వార్డెన్ గానీ ఫోన్లు చేసి తల్లిదండ్రులను పిలవొద్దని, అలా చేసి పిల్లలను పంపించిన వారి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మహబూబాబాద్ రూరల్: పర్వతగిరిలో రోడ్డుపై విరిగి పడిన భారీ వృక్షం

కేసముద్రం: నేలవాలిన వరి పంట

ఈదురు గాలుల బీభత్సం

- అకాల వర్షం.. అన్నదాతలకు కష్టం
- బలంగా వీచిన ఈదురు గాలులకు కూలిన చెట్లు
- 11కేవీ వైర్ తగిలి వృద్ధురాలి మృతి
- నేలవాలిన వరి, మక్కజొన్న, రాలిన మామిడి కాయలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: అకాల వర్షాలతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. వారం రోజులుగా రెండో రోజులకోసారి ఈదురు గాలులు బలంగా వీస్తుండడంతో పాటు వర్షం కురవడంతో ధాన్యం, మిర్చి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. బుధవారం రాత్రి బలంగా వీచిన ఈదురు గాలులకు మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామంలో రోడ్డుకు పక్కన ఉన్న చెట్టు విరిగి కింద పడింది. భీకరమైన గాలులకు మామిడి తోటలు దెబ్బతిన్నాయి. లక్ష్మీపురతండాలో మామిడి కాయలు నేలరాలాయి. ఇనుగుర్తి మండల కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి గాలివాన బీభత్సానికి 11కేవీ వైరు తెగి నాగెల్లి ఉప్పలమ్మ(65)ఇంటి ఆవరణలో పడింది. బుధవారం తెల్లవారుజామున బయటకు వచ్చిన ఉప్పలమ్మ కాలుకు 11కేవీ విద్యుత్‌వైరు తగిలి షార్ట్ సర్క్యూట్‌తో అక్కడికక్కడే మృతిచెందింది తెలిపారు. చీన్యతండాలో కరెంట్ స్తంభం విరిగిపోయింది. డోర్నకల్, సీరోలు మండలాల్లో వరి, మిర్చి, మామిడి రైతులకు నష్టం కలిగింది. గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో నేల కొరిగిన పంటలను ఏవో అబ్దుల్‌మాలిక్, ఏఈవోలు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రానున్న రెండు, మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని, రైతులను వరి కొయొద్దన్నారు. 35 శాతం కంటే ఎక్కువగా నష్టపోయిన పంటలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు అలేఖ్య, సుస్మిత, మధు, వినయ్, మనోజ్ పాల్గొన్నారు. నెల్లికుదురు మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట నేలరాలింది. కొనుగోలు కేంద్రాల్లో 15 రోజులుగా నిల్వ ఉన్న ధాన్యపు రాశులు తడిసిపోయాయి. మామిడి తోటల్లో మామిడి కాయలు నేలరాలాయి. మరిపెడ మండలంలోని మరిపెడ, అబ్బాయిపాలెం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో తూకానికి తీసుకొచ్చిన ధాన్యం తడిసిముద్దయింది. ఐకేపీ కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని తేమ శాతం సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.నర్సింహులపేట మండలకేంద్రంతోపాటు పెద్దనాగారం, గోపతండా, పెద్దనాగారం స్టేజీ, వప్రంతండా, జగ్గుతండా, పెద్దనాగారం స్టేజీ, రామన్నగూడెం, కొమ్ముల వంచ, ముంగిమడుగు, జయపురం గ్రామాల్లోని పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వరి నేల నేలవాలింది. జయపురం గ్రామంలో వీరబోయిన మల్లయ్య అనే రైతు రేకులు లేచిపోయి రూ.లక్షల విలువైన ఆవులు మృతి చెందాయి. దంతాలపల్లి మండలం లో గాలివాన బీభత్సానికి కల్లాల్లో ఉన్న ధాన్యం, మిరప తడిపోగా, వరి, మక్కజొన్న నేలవాలాయి మామిడికాయలు రాలిపోయాయి. పెద్దపెద్ద చెట్లు విరిగి రోడ్డుపై పడడంతో వాహనదారులు ఇబ్బందిపడ్డారు. వాతావరణ మార్పులతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఎండా రావడంతో ధాన్యాన్ని ఆరబోయడం.. సాయంత్రం వర్షం రాగానే మళ్లీ కుప్ప పోస్తున్నారు.

మరిపెడ: మామిడి తోటలో రాలిన కాయలను చూపుతున్న రైతు

నెల్లికుదురు: ఎర్రబెల్లిగూడెంలో ..

దంతాలపల్లి: సూర్యాపేట-దంతాలపల్లి రోడ్డుపై విరిగిపడిన చెట్టు

దంతాలపల్లి: బీరిశెట్టిగూడెంలో నేలకొరిగిన మక్కజొన్న పంట

పశువులకు టీకాలు వేయించాలి

ఇనుగుర్తి, ఏప్రిల్ 16 : రైతులు తమ పశువులకు ఉచిత టీకాలను వేయించాలని మండల పశువైద్యాధికారి రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా రేపటి నుంచి వచ్చే నెల 14 వరకు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేస్తామన్నారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్, ఏప్రిల్ 16 : పశువులకు రైతులు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశు వైద్యాధికారి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం బంజర, సీతారాంపురం గ్రామాల్లో పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...3 నెలలు వయసు దాటిన దూడలు, ఆవులు, గేదేలకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది చంద్రయ్య, సులేమాన్, వెంకన్న పాల్గొన్నారు.

తడిసిన మక్కలు కొనుగోలు చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 16 : అకాల వర్షానికి వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన మిర్చి, మక్కజొన్నను మార్కెట్ ధరకే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గునికంటి రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పట్టణంలోని వ్యసాయ మార్కెట్‌లో తడిసిన మక్కజొన్నను పరిశీలించి మాట్లాడారు. రాత్రిపూట కురిసిన వర్షానికి రైతులు ఆగమయ్యారని, తడిసిన మక్కజొన్నను అధికారులు వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, వెంకన్న రాములు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గంగారం : కాటినాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రవికుమార్ కోరారు. కాటినాగారం గ్రామంలో యూత్ కమిటీ, గ్రామ పెద్దల సమక్షంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా బుధవారం ఎస్సై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ఈసం శ్యాంరావు, సమ్మయ్య, జాడి వెంకటేశ్వర్లు, ముడిగ విజయ్, కాసుల కృష్ణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎస్సై చేయాత

మరిపెడ, ఏప్రిల్16 : ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి మరిపెడ ఎస్సై సతీశ్ రూ.5వేలు ఆర్థిక సాయాన్ని ఆయన కుటుంబానికి బుధవారం అందజేశారు. ఎల్లంపేట రెవెన్యూ పరిధిలోని బొట్యితండాకు చెందిన ధరంసోత్ నవీన్ గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స అనంతరం ఇటీవలే ఇంటికి వచ్చారు. కేసు దర్యాప్తు నిమిత్తం వారి ఇంటికి వెళ్లిన ఎస్సై వారి కుటుంబ పరిస్థితిని చూసి, చలించిపోయి ఆర్థికసాయం అందజేశారు.

నీటి ఎద్దడిని నివారించాలి

మండల ప్రత్యేకాధికారి మరియన్న

నెల్లికుదురు, ఏప్రిల్ 16 : గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి మరియన్న అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తితే తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. జాప్యం చేస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నిరంతరం తాగునీటి సరఫరా సక్రమంగా ఉండాలన్నారు. రాజీవ్ యువ వికాసానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారు సంబంధిత జిరాక్స్ కాపీలని ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డీ బాలరాజు, తహసీల్దార్ కె రాజు, ఎంపీవో పద్మ, మిషన్ భగీరథ గ్రిడ్ కార్యనిర్వాహక ఇంజినీర్ శ్రావణ్, ఇంజినీర్లు షామా, విద్యుత్ శాఖ ఏఈలు సింధు, భార్గవి పాల్గొన్నారు.

పైపులైన్లు లీకేజీ లేకుండా చూడాలి

డోర్నకల్, ఏప్రిల్ 16 : గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని మండల ప్రత్యేకాధికారి నరసింహమూర్తి అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన జీపీ కార్యదర్శులు, మిషన్ భగీరథ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పైపులైన్లు లీకేజీలు లేకుండా చూసుకోవాలని, తాగునీటి వృథా అరికట్టాలన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏఈ కిరణ్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ అరుణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉచిత కంటి శిబిరం

దంతాలపల్లి, ఏప్రిల్ 16: పెద్దముప్పారం జడ్పీహెచ్ఎస్‌లో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో బుదవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన శంకర కంటి దవాఖాన డాక్టర్లతో మండల ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 101 మందికి పరీక్షలు చేసి, 50మందికి ఆపరేషన్ అవసరమున్నట్లు గుర్తించారు. వీరిని కంటి ఆపరేషన్ కోసం హైదరాబాద్ శంకర కంటి దవాఖానకు తరలించినట్లు ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకుడు గద్దల జాన్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం శంకరయ్య, రామ్మూర్తి, పరశురాములు, వెంకన్న, శివరంగా పాల్గొన్నారు.

ఉపాధికి నిధులు తగ్గిస్తున్న కేంద్రం

గార్ల, ఏప్రిల్ 16: ఉపాధి పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గిస్తున్నదని న్యూడెమోక్రసీ నాయకులు జీ సక్రు అన్నారు. బుధవారం ఆయన మండలంలోని సత్యనారాయణపురం, చిన్నకిష్టాపురం గ్రామాల్లో ఉపాధి పనులను పరిశీలించి మాట్లాడారు. కేంద్రం ఉపాధి పథకానికి నిధులు కేటాయించి, రోజు వారీ కూలీ రేట్లను పెంచాలన్నారు. రెండు వందల రోజులు పనులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శారధ, భారతి, రాధ పాల్గొన్నారు.

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

గార్ల, ఏప్రిల్ 16 : అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం మండల అధ్యక్షుడు రాగం రమేశ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కలాల్లో తడిసిన ధాన్యం, మిర్చి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనార్దన్, బీమ్లా, భిక్షం పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

డోర్నకల్:సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని సీఐ భూక్యా రాజేశ్ అన్నారు. బుధవారం డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చి కాంపౌండ్‌లో బిషప్ పద్మారావు ఆర్థిక సాయంతో 10 సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు వంశీధర్, ఉమ, నాగేశ్వరావు పాల్గొన్నారు.

ప్రవేశాల సంఖ్యను పెంచాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 16 : ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను పెంచాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డీడీ దేశీరాంనాయక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రెడ్యాల ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎంలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేసవి కాలంలో పాఠశాలలు, హాస్టళ్లలో ఏమైనా రిపేర్లు ఉంటే వెంటనే చేయించాలని, పరిసరాలను ఆహ్లాదకరంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు, టీచర్లు, వార్డెన్లు పాల్గొన్నారు.

టీజీఈ జేఏసీ జిల్లా సెక్రటరీగా లక్ష్మీకాంత్

ఇనుగుర్తి, ఏప్రిల్ 16 : తెలంగాణ ఎంప్లాయిస్, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్, పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా సెక్రటరీగా ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన పంచాయతీ సెక్రటరీ గోపు లక్ష్మీకాంత్ బుధవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. తన ఎన్నికకు కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

పెద్దవంగర, ఏప్రిల్ 16 : రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని పెద్దవంగర మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పిలుపునిచ్చారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండల కార్యాలయంలో బుధవారం పోస్టర్ విడుదల చేసి మాట్లాడారు. ఈ సభకు ప్రత్యేకత ఉందని, ఇందులో కేసీఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అన్యాయాలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, నాయకులు శ్రీరామ్ సుధీర్, వేముల రఘు, విశ్వనాథుల జ్ఞానేశ్వరాచారి, ముజిబొద్దీన్, కృష్ణారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రవి పాల్గొన్నారు.

నల్లబెల్లం పట్టివేత

నలుగురిపై కేసు నమోదు

నెల్లికుదురు, ఏప్రిల్ 16 : అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, పటికను బుధవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై రమేశ్‌బాబు కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని రామకృష్ణ క్రాస్ రోడ్డు వద్ద బుధవారం పెట్రోలింగ్ నిర్వహించిన పోలీసులు అనుమానాస్పదంగా వస్తున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 48 బస్తాల్లో 24 క్వింటాళ్ల నల్లబెల్లం, 2 బస్తాల్లో క్వింటా పటిక దొరికింది. బీదర్ నుంచి మహబూబాబాద్ చుట్టు పక్కల ప్రాంతాల్లో విక్రయించడానికి తీసుకొస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు. రూ.2.50 లక్షల విలువ కలిగిన నల్లబెల్లం, పటికను స్వాధీనం చేసుకొని వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. నిబంధలనకు విరుద్ధంగా నల్లబెల్లం, పటికను తరలిస్తున్న కేసముద్రం మండలం గాంధీనగర్‌తండాకు చెందిన బాదావత్ సురేశ్, రాయకుంటతండాకు చెందిన భూక్యా చందు, కోమటిపల్లి గ్రామానికి చెందిన సపావత్ సంతోశ్, కురవి మండలం జగ్యతండాకు చెందిన కేలోత్ హరి సింగ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

21న ఉద్యమకారుల ప్లీనరీ

ప్లీనరీ వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న తెలంగాణ ఉద్యమకారులు

దంతాలపల్లి, ఏప్రిల్ 16 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు, ఇంటి స్థలాలు, పింఛన్ ఇవ్వాలని కోరుతూ చేపట్టిన ప్లీనరీని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షుడు మిడతపల్లి వెంకన్న కోరారు. ఈ నెల 21న హైదరాబాద్‌లో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్‌ను బుధవారం ఆయన మండల కేంద్రంలో ఆవిష్కరిం చి మాట్లాడారు. ఉద్యమకారులకు 250 గజాల చొప్పున ఇంటి స్థలం, నెలకు రూ. 25వేల పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మార్తి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కారుపోతుల రాములు, సుతారపు అర్జున్, నెల్లూరి యాకయ్య, లక్ష్మణ్, వెంకట్‌రెడ్డి, సేను రాజేశ్ పాల్గొన్నారు.

ఏజెన్సీలో నిర్మాణాలపై విచారణ

గూడూరు, ఏప్రిల్16 : గూడూరు గ్రామంలో ఇండ్లు నిర్మించుకొని, ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసిన వారి నుంచి డీఎల్‌పీవో కనకదుర్గ బుధవారం వివరణ తీసుకున్నారు. మండల కేంద్రంలోని గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలో పీసా, ఏజెన్సీ చట్టాలను ఉల్లఘించి బహుళ అంతస్తుల ఇండ్లు నిర్మించుకున్నారని, చెరువు శిఖంలో ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసిన వారిపై ఎల్‌పీహెచ్ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చందూనాయక్ చేసిన ఫిర్యాదు మేరకు డీఎల్‌పీవో 55 మందికి గ్రామ పంచాయతీ తరపున నోటీసులు అందించారు. దీంతో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదుదారుతో పాటు నోటీసులు అందిన వారి వివరణలను లిఖిత పూర్వకంగా తీసుకున్నారు. ఉన్నతాధికారులకు అన్ని విషయాలను వివరిస్తానని, అధికారుల ఆదేశానుసారం తుది నిర్ణయం ఉంటుందని డీఎల్‌పీవో తెపారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడికి గాయాలు

తొర్రూరు, ఏప్రిల్ 16 : తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామానికి చెందిన పల్లె యాకన్న బుధవారం ఉదయం తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కింద పడిపోయారు. తీవ్రంగా గాయపడిన యాకన్నను కుటుంబ సభ్యులు వెంటనే హనుమకొండలోని గార్డియన్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తు తం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.

కుక్కల బెడదను నివారించాలి..

చిన్నగూడూరు : మండల కేంద్రంలో కుక్కల బెడదను నివారించాలని స్థానికులు కోరుతున్నారు. ఏ వీధిలో చూసినా పదుల సంఖ్యలో ఊర కుక్కలు సంచరిస్తూ గ్రామస్తులను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. విద్యార్థులు, వృద్ధులు ఇండ్ల నుంచి బయటికి రావడానికి జంకుతున్నారు. మండల కేంద్రానికి చెందిన వెంకన్న ఇంటి నుంచి బస్టాండ్ సెంటర్‌కు టీవీఎస్ వాహనంపై వెళ్తున్న క్రమంలో వెంబడించి గాయపరిచాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కుక్కల బెడద నివారణ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

కేసముద్రం, ఏప్రిల్ 16: మండల కేంద్రానికి చెందిన సామల వీరభద్రం అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందగా, అంత్యక్రియల కోసం కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ ఆధ్వర్యంలో బుధవారం రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ బోగోజు నాగేశ్వరాచారి మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబం కావడంతో క్లబ్ నుంచి సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు యర్నం శ్రీరాములు, చింతా కరుణాకర్, పరాంకుశం శ్రీహరి, రాపాక కుమారస్వామి, రుద్ర శ్రీకాంత్, చెలమల్ల కిరణ్, కంచు సురేందర్, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు సామల నర్సయ్య, వీరన్న పాల్గొన్నారు.

మాటేడు ఐకేపీ సెంటర్‌లో ప్రమాదం..

వడ్లు తూర్పార పట్టే మిషన్‌లో చెయ్యిపడి రైతు మూడువేళ్లు కట్

తొర్రూరు, ఏప్రిల్ 16 : వడ్లు తూర్పారబడుతుండగా మిషిన్‌లో చెయ్యి ఇరుక్కొని రైతుకు తీవ్రగాయాలైన ఘటన మండలంలో మాటేడు గ్రామంలో బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. మాటేడు ఐకేపీ ఇన్‌చార్జి తలారి వెంకట్ బుధవారం ఉదయం వడ్లు పట్టే తూర్పారబట్టే మిషన్‌ను ఐకేపీ సెంటర్‌కు తీసుకురాగా, బండమీది తండాకు చెందిన రైతు జాటోత్ అమ్మ కుటుంబ సభ్యులతో కలిసి వడ్లు తూర్పారబడుతున్నాడు. ఈ క్రమంలో మిషన్‌బెల్ట్‌లో అమ్మ చెయ్యి పడి మూడు వేళ్లు కట్ అయ్యాయి. వెంటనే అతడిని తొర్రూరు పట్టణంలోని సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

తొర్రూరు : ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తాపడిన ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం రాత్రి తొర్రూరు పట్టణంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నర్సింహులపేట మండలం వంతుడుపులకు చెందిన బానోత్ శరత్(21) తన ముగ్గురు స్నేహితులతో కలిసి రాత్రి 8 గంటల సమయంలో నెల్లికుదురు నుంచి తొర్రూరుకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా, ఆర్యభట్ట స్కూల్ సమీపంలో అదుపుతప్పి కిందపడిపోయారు. శరత్ తలకు బలమైన గాయం కావడంతో స్థానికులు తొర్రూరులోని సాయి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరిలించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లారు. మిగిలి ఇద్దరికి ఎలాంటి గాయాలు కాలేదు. పోలీసులు కేసు నమోదు చేశారు.

రూ.9.60లక్షలు అపహరించిన వ్యక్తి అరెస్టు

కేసముద్రం, ఏప్రిల్ 16 : ఈ నెల 8న మహాలక్ష్మీ ట్రేడింగ్ కంపెనీలో పెద్ద ఎత్తున నగదు చోరీ జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి, దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని మంగళవారం అరెస్టు చేశారు. మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు కథనం ప్రకారం... నెల్లికుదురు మండలం రత్తిరాంతండాకు చెందిన గుగులోత్ నవీన్ ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, కేసముద్రం మండలంలోని బోడ మంచ్య తండా సమీపంలో పట్టుకొని పోలీసులు ఆపి పరిశీలించారు. అతడి వద్ద ఉన్న రూ.5లక్షల నగదు. పల్సర్ బైక్, రెండు బంగారు రింగులు, వెండి బ్రాస్‌లైట్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ట్రేడింగ్ కంపెనీలో చోరీ చేసి, పల్సర్ బైక్, రెండు రింగులు, వెండిబ్రాస్ లైట్ కొనుగోలు చేశాడని తెలిపారు. నవీన్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు. దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన డీఎస్పీ తిరుపతిరావు, సీఐలు సర్వయ్య, హతిరాం, ఎస్సైలు మురళీధర్‌రాజ్, తహెరాబాబా, కరుణాకర్, కానిస్టేబుళ్లను ఎస్పీ రాంనాథ్‌కేకన్ అభినందించినట్లు డీఎస్పీ తెలిపారు.

పిల్లవాడు అల్లరి చేస్తున్నాడని వాత పెట్టిన ఆయా

- తల్లిదండ్రుల ఆగ్రహం, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

మహబూబాబాద్‌రూరల్, ఏప్రిల్ 16 : అంగన్‌వాడీ కేంద్రంలో ఓ పిల్లవాడు తరచు గా అల్లరి చేస్తున్నాడని ఓ ఆయా వాత పెట్టిన ఘటన పట్టణంలో ఆలస్యంగా వెలుగు చూ సింది. పట్టణంలోని సిగ్నల్ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా సరిత, ఆయాగా బట్టు బద్రి విధులు నిర్వర్తిస్తున్నారు. అదే కాలనీకి చెందిన పోన్నబోయిన వంశీ, పా వని దంపతుల నాలుగేళ్ల కొడుకు మణిదీప్ అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్తున్నాడు. ఈ నెల 11న అంగన్‌వాడీ సెంటర్‌లో మణిదీప్ తర చూ అల్లరి చేయడంతో ఆయా చెయ్యి, కాలు కు వాత పెట్టింది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆయాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం వంశీ, పావని పోలీస్ స